


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 2 ఆగస్టు 2025 9 పేజీలు




## నేను నాయకున్ని కాదు

# ప్రజా సేవకున్ని

- నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేసా
- నేను అభివృద్ధి దాతనే బిడ్డ ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**సూర్య లింగంపేట్**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.దమ్ముంటే లింగంపేట్ అంబేద్కర్ చౌరస్తా కాడికి వస్తే నా కార్య కర్తలే నిరూపిస్తారని లేదంటే ముక్కు రాయల బిడ్డ అని ప్రతిపక్షాలకు ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఆయన జన్మదినం పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో (మిగతా 2లో)

## ప్రభుత్వ జిజిహెచ్ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

- వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశం



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా (మిగతా 2లో)

## నిర్దేశిత లక్ష్యాల సాధనకు

# అంకిత భావంతో కృషి చేయాలి

- జిల్లా అధికారులతో సమీక్షలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజావబాద్ జిల్లా ప్రతినిధి**

నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఒక్కో మండలం వారీగా చర్చిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు, ఆయిల్ పాం సాగు, ఎరువుల పంపిణీ, వన మహోత్సవం, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, ఆహార భద్రత కార్డులు, గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల, తాగునీటి సరఫరా, ఖరీఫ్ సాగు, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమం, విద్యుత్ సరఫరా, రోడ్లు-భవనాలు, విద్య, వైద్యం, భారీ వర్షాలు కురిసిన సమ యాలలో చేపట్టాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న (మిగతా 2లో)




## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆నిజామాబాద్ రూరల్ ◆ఇందల్వాయి ◆ఎడపల్లి ◆చందూర్ ◆జక్రాన్‌పల్లి ◆డిచ్‌పల్లి ◆డొంకోశ్వర్ ◆ధర్పల్లి ◆నందిపేట్ ◆నిజామాబాద్ అర్బన్ ◆పోతంగల్ ◆రుద్రూర్ ◆మెండోరా ◆సిరికొండ ◆సాలూర ◆వర్ని ◆కోటగిరి

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ ◆మద్నూర్ ◆మాచారెడ్డి ◆డోంగ్లీ ◆కామారెడ్డి రూరల్ ◆కామారెడ్డి టౌన్ ◆దోమకొండ ◆సదాశివనగర్ ◆తాడ్వాయి

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

సెల్: 98499 24826, 94929 83400



# నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

కార్యక్రమాలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్ళు, అంగన్వాడి, ఆసుపత్రులు వంటి వాటికి సంబంధించిన అసంపూర్తి భవనాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల పనులు పెండింగ్ లో ఉండకూడదని, ఒక్కో శాఖ వారీగా మండల స్పెషల్ ఆఫీసర్ లు దృష్టిని కేంద్రీకరిస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడులలో ఇంకనూ అవసరమైన తాగు నీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపా యాలను గుర్తిస్తూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించేలా చూడాలన్నారు. మండల వనరుల కేంద్రం భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే స్థల కేటాయి ంపులు పూర్తయిన చోట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత కలిగిన పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్తాయిలో పరిశీలిస్తూ, నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఆ ఇళ్ళను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తున్న దృష్ట్యా లబ్దిదారులు అందరూ త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందిచే నిరంతర పర్యవేక్షణ చేయించాలని అన్నారు. ఆయా నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించాలని అన్నారు. పదిహేను రోజులలో రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని గడువు విధించారు. కాగా, అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ హితవు పలికారు. నిర్దేశిత లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా వారిని చైతన్యపర్చాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా చేకూరే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, గిట్టుబాటు ధర తదితర విషయాలను వివరిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని, నిర్ణీత లక్ష్యానికి మించి రైతులు ఈ పంట సాగు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఇదిలాఉండగా, జిల్లాలో వానాకాలం పంట సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే అన్ని ప్రాంతాలలో యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని విక్రయ కేంద్రాలు, గోడౌన్ ల వద్ద ఎరువుల నిల్వల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులను దారి మళ్లిస్తే రైతులు, ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించాలని అన్నారు. పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను, సత్వరమే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అయినందున, కొత్త కార్డుల కోసం, సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేను నాయకున్ని కాదు ప్రజా సేవకున్ని

**(మొదటి పేజి తరువాయి)**

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యకర్తలు,ప్రజల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేయలేదు అసెంబ్లీలో మాట్లాడలేదని నేను చేసిన అభివృద్ధిని చూడలేకే కొందరు నాపై మాట్లాడుత ున్నారని మండిపడ్డారు.ఎల్లారెడ్డి ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం అసెంబ్లీలో గళం మెత్తి నిధులు తెస్తున్న నేను అభివృద్ధి దాతనే అన్నారు. లింగంపేటలో కోటి నలభై లక్షలతో గల్లి గల్లి,వాడ వాడలో సీసీ రోడ్లు వేయించానన్నారు. మండలంలోని మోతే పరిసర ప్రాంతంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించానని పేర్కొన్నారు.ప్రజలు ఇబ్బందులు పడవద్దని ఇంటి వద్దకే పాలన తెచ్చానని కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ చేక్కులను ఇంటింటికి వెళ్లి తమ కార్యకర్తలే అందిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తుందని రేషన్ కార్డులు ఇస్తుందని సన్నబియ్యం అందిస్తుందని తెలిపారు.రే ంషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని అన్నారు.ఏనియోజకవర్గంలో లేనివిధంగా నేను ఎల్లారెడ్డిని మరింత అభివృద్ధి చేసే వరకు ఎక్కడికి ఫోను బిడ్డ అని ప్రతిపక్ష ంలకు ఘాటుగా విమర్శించారు.ప్రజలకు తప్ప నేనెవరికీ భయపడనని అన్నారు.ప్రతిపక్షాలు మాట్లాడే మాటలు చదువుకున్న సామాన్యుడుకూడా మాట్లాడలేడని వారి మాటలు తీరుపై ఎద్దేవ చేశారు. అమెరికాలో పెద్ద పెద్ద నాయకులతో నేను ఎన్నో జన్మదినాలు జరుపుకున్న సంతోషం లేదని లింగంపేట్ లో ప్రజల మధ్య జన్మదినం జరుపుకోవడం ప్రజలందరికీ జీవితకాలం రుణపడి ఉంటూ ప్రజల కష్టాలు,ఆపదలో పాలుపంచుకుంటానని తెలిపారు.నల్లమడుగు గ్రామంలో త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.అనంతరం బాయ్స్ హై స్కూల్ లింగంపేట్ విద్యార్థులు ఉపాధ్యాయులు,గ్రామపంచాయతీ ప్రాంతంలో ఐకెపి ఉద్యోగులు,బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు,ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరాంరెడ్డి,వైస్ చైర్మన్ జొన్నల రాజు,దిశ కమిటీ మెంబర్ రాజు దేశు ముఖ్, మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల యూత్ ఉపాధ్యక్షుడు రామగౌడ్,మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,మనిగిరి నాగరాజు,భాస్కర్ గౌడ్,సాయికుమార్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి,సాయిరాం యాదవ్, మోహిద్,దూరిశెట్టి అశోక్,వాహబ్,అట్టెం శ్రీనివాస్, సుప్పాల రాజు,వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు,మండలంలోని వివిధ గ్రామాల గ్రామ కమిటీ యూత్ కమిటీ అధ్యక్షులు,వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో మొదటిసారిగా మహిళా బ్లూకోల్ట్ విధులకు ప్రారంభం!

## - జండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి, దేవనపల్లి, బిక్కనూర్, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ల ఎంపిక జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన %ఞా% రాజేష్ చంద్ర మహిళా పోలీసులతో కూడిన బ్లూకోల్ట్ విధులను కామారెడ్డి, దేవన్ పల్లి, బిక్కనూర్, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో అమలు చేయాలని శుక్రవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న నేటి తరుణంలో, ఈ శక్తి వనరులను పరిపూర్ణంగా వినియోగించే



ందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మొదటిగా మన కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ప్రస్తుతం బ్లూకోల్ట్ విధులు నిర్వహించే మహిళా పోలీసులతో స్వయంగా ఎస్పీ మాట్లాడి ం ముందస్తుగా స్వీయ రక్షణ పాటిస్తూ అనగా హెల్మెట్ ధరించి వాహనం జాగ్రత్తగా నడుపుతూ నేర నియంత్రణకు, డయల్ 100 కాల్‌కు తక్షణ స్పందించవలసి ఉంటుందని ధైర్యంగా ఈ విధులను నిర్వహించాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి , ఏఎస్పీ చైతన్య రెడ్డి (కామారెడ్డి), కామారెడ్డి, సదాశివనగర్ ఇన్స్పెక్టర్‌లు నవీన్, కృష్ణ, సంతోష్ కుమార్ (రిజర్వ్ ఇన్స్పెక్టర్) పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిజిహెచ్ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

**(మొదటి పేజి తరువాయి)**

ప్రజలకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు చికిత్సలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్ .ఎం. ఓ. లు , వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# నేడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాక

**సూర్య- బిక్కనూర్**



పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నేడు శనివారం రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ తో పాటు ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలిస్తారని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# కామారెడ్డిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నివాసం వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కామారెడ్డిలోని ఆయన నివాసం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఎమ్మెల్యే మదన్ మోహన్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జననేతకు శాలువా కప్పి, పూలగుచ్ఛం అందజేసి ఆయనకు మరింత శక్తి, ఆయురారోగ్యాలతో ప్రజల సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆయన నివాసం వద్ద ఉదయాన్నే కలిసి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులతో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు కూడా హాజరై పుట్టినరోజు వేడుకలను ఉత్సాహంగా జరిపారు. "జనహితే మానవ ధర్మం" అనే నినాదంతో ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వం తెలంగాణకు ఆశాజ్యోతి" అంటూ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం

**సూర్య ఇందూర్**

కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచారెడ్డి చరణ్ ఉమ్మడి జిల్లాల ఎడ్యుకేషనల్ హబ్ గా విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పంచరెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ దశాబ్ద కాల ఉమ్మడి నిజామాబాద్ ప్రజల వాంఛ అయిన టువంటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు పట్ల సానుకూలంగా స్పందించి విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి అలాగే విశ్వవిద్యారానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేపించడంలో కీలక పాత్ర పోషించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని ఆయన అన్నారు. మొదటి నుండి జిల్లాలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను స్థాపించిందని అందులో భాగంగా జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు జిల్లాలో తెలంగాణ విశ్వవిద్యాలయం స్థాపించిందని ఆయన అన్నారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైన తెలంగాణ విశ్వవిద్యాలయం 2014 వరకు అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కానీ 2014 నుండి దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని మళ్లీ ఇప్పుడు వచ్చిన ప్రజా ప్రభుత్వంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వవిద్యాల యానికి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరు చేసిందని ఆయన అన్నారు. తాము ఎన్ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో పని చేసినప్పటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అనేక కార్యక్ర మాలు చేపట్టామని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విశ్వవిద్యాలయానికి కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల నూతన కోర్సుల ఏర్పాటు బడ్జెట్లో కేటాయింపులు నూతన భవనాల నిర్మాణం వంటి వాటిని ఎప్పటికప్పుడు ఎన్ ఎస్ యు ఐ విభాగం పక్షాన ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి , షబ్బీర్ అలీ కి తెలియజేస్తుండే వారమని దాంతో వారు స్పందించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. అలాగే 2014 నుండి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ యూత్ కాంగ్రెస్ నాయకులుగా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేశామని కానీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదని , ప్రస్తుతం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మొదట నుండి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని పట్టుదలతో ఉన్నారని , ముఖ్యంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వారి నియోజకవర్గంలో విశ్వవిద్యాలయం ఉన్నందున విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్, కళాశాలను తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించారని ఇంజనీరింగ్ కళాశాల అంశాన్ని పలుమార్లు రేవంత్ రెడ్డి గారికి గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు.భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి బడ్జెట్ కేటాయింపులలో నిధులు పెంచడంతోపాటు విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.వీ.యు.వి కార్యనిర్వాహక అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్ రామ్, టి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మీరాన్ అలీ, అజయ్ ,సుభాష్ ,కౌశిక్ సాయి ,తేజ ,పవన్, సాయి ,సోను ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు.



## ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సరి సమానం

### - ఎ సి పి రాజా వెంకట్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ ఎక్స్ రోడ్, బైపాస్ కాజా హోటల్ చౌరస్తా లో శుక్రవారం 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించడానికి నగర ఏసిపి రాజా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సరి సమానమని ఇందుకు ప్రజలు తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆరిఫ్, సిఐ సురేష్ ప్రత్యేక శ్రద్ధతో తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఘర్షణలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఈరోజు స్థానిక రూరల్ ఎస్సై ముందుకు వచ్చి ఎనిమిది సీసీ కెమెరాలు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతిక్షణం రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ సీసీ కెమెరాలు నిఘా పోలీస్ లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్థానికుల సహకారం లేనిదే ఏమీ చేయలేమని గ్రహించిన బైపాస్ రోడ్ ఖాజా హోటల్ చౌరస్తాలోని శ్రీ జగదాంబ హోటల్ నిర్వాహకుడు రాథోడ్ సంజయ్ సొంత ఖర్చులతో ఒక సీసీ కెమెరాను పోలీస్ డిపార్ట్మెంట్కు ఇవ్వడం అభినందనీయమన్నారు. అలాగే ప్రమాదాల నివారణ కోసం సమాజంలో సమాజ బాధ్యత గల ఓ పౌరునిగా శిశు కెమెరాలు సర్వీసింగ్ ఏర్పాటు చేసే నరేష్ ఇందులో ముందుకు వచ్చి ఆయా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు బిగించడం అభినందనీయమన్నారు



## విద్యార్థులకు మిఠాయిల పంపిణీ

**సూర్య రాజంపేట**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా రాజంపేట మండలంలోని అన్నారం తాండ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అరటి పండ్లు, చాక్లెట్‌లు, స్వీట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతును పొందుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజలతో దృఢంగా నిలుస్తున్న నాయకుడిగా గ్రామస్థులు అభినందించారు. చిన్నారుల ముఖాలలో చిరునవ్వు నింపిన ఈ కార్యక్రమం హర్షాతిరేకంగా జరిగింది.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బాన్సువాడరూరల్**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆరు నెలలుగా పెండింగ్ బకాయిలు విడుదల చేయా లని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు, ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపునూరు చక్రపాణిలు అన్నారు. శుక్రవారం ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యా హ్న భోజన కార్మికులు నిరాహార దీక్ష చేప ట్టారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయికి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద, బడుగు బలహీన వర్గాలపిల్లలకుమధ్యాహ్నం ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్నిప్రభుత్వం తీసుకొచ్చిందని, మంచి లక్ష్యంతో ప్రభుత్వం ఆ పథకాన్నితీసుకొచ్చినా ఆచరణలో మాత్రం కార్మికులు ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టే కార్మికులు కూడా పేదవా రేనని ప్రభుత్వం గ్రహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆరు నెలలుగా కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని, బిల్లులు చెల్లించకపోతే ఏ విధంగా భోజనాన్ని వండి పెడతారని ప్రశ్నిం చారు. మెనూ ప్రకారం ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించా లంటే రూ. 25 ఖర్చవుతోందని, ప్రభుత్వం మాత్రం రూ. 11 చెల్లించి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. జిల్లాకు రావాల్సిన రూ. ఆరు కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. గుడ్లు,వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు యూనిఫారం, గుర్తిం పుకార్డులుఇవ్వాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగం గా రూ. 10 వేలు వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష లు రెండు రోజుల పాటు కొనసాగుతాయని, ప్రభుత్వం బిల్లులు చెల్లించ కపోతే సమ్మెకు సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సోఫియా , భాషా మియా, బాల్రాజ్, సంగీత, సరళ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిస్థాపాన

**సూర్య -మోపాల్**

మోపాల్ మండలంలోని పాంగ్ర పరిధిలోని కృష్ణపురి కాలనిలో నిర్మించిన మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేదారేశ్వర ఆశ్రమం బాలయోగి మంగి రాములు మహారాజ్, అర్బన్ ఎమ్మెల్యే దానన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై విగ్రహ ప్రతిస్టాపన చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. దీంతో మూడు రోజుల కార్యక్రమాలు ముగిశాయని, ఆలయ ధర్మ కర్తలు రవి, రమేశ్, శ్రీనివాస్, దేవేందర్ తిరుపతి తెలిపారు.

## సుదర్శన నరసింహ హోమం

**సూర్య రాజంపేట**

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు హాజరయ్యారని ఆలయ ఛైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్ రావు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఫ్రైడే డ్రై డే కార్యక్రమంతో శానిటేషన్‌పై అవగాహన

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో పీహెచ్సీ హెల్త్ సూపెర్వైసర్ మహమ్మద్ మంజూర్ ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు వర్షాకాలం కాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై వివరించినారు. మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొండాపూర్ క్లస్టర్‌లో ఎంపీడీవో బాలకృష్ణ గారి పర్యవేక్షణలో డ్రై డే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సీసీ భాగయ్య, పీహెచ్సీ సెంటర్ నుంచి ఏఎన్ఎంలు అలేఖ్య, నాగలక్ష్మి, గ్రామ సంఘం ఓబీలు, అంగన్‌వాడీ వర్కర్లు చందబీబీ, ఆశా వర్కర్లు, హెల్త్ సూపెర్వైసర్ మంజూర్, పంచాయతీ సెక్రటరీ అశోక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా లార్వా నివారణ, దోమల నియంత్రణ చర్యలు, నీటి నిల్వల పరిశుభ్రత వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణ కోసం ప్రతివారంలో ఒక రోజు డ్రై డే నిర్వహించాలని అధికారులు సూచించారు..



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి డాక్టర్ రోహిత్

**సూర్య నిజాంసాగర్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు.శుక్రవారం నిజాంసాగర్ మండలం లోని అచ్చంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి, వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు డాక్టర్ రోహిత్ వివరించి అవగాహన కల్పించారు.పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,.పాఠశాల ఆవరణలో ఎక్కడ కూడా మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల నీటిలో దోమలు వృద్ధి చెంది కాటు వేయడం వల్ల డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు చేతులను, ప్లేట్లను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిద్ది రామేశ్వర ఆలయ హుండి లెక్కింపు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం దేవాదాయశాఖ ఇన్స్ పెక్టర్ కమల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న హుండీల నుండి భక్తులు సమర్పించిన కట్న కానుకలను లెక్కించగా నాలుగు లక్షల 20 వేల 7 వందల రూపాయలు వచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యా నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, పట్టణ వాసులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి

**- జిల్లా కార్యదర్శి దశరథ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**


కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ .CPI మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభా. అధ్యక్షతగా ఎం.దేవయ్య వహించగా. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపిఐ సహాయ కార్యదర్శి పి బాలరాజ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వము 12 సంవత్సరా లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దగ్గరవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని వారన్నారు కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలతో స్వామినాథ కమిటీని కూడా సిఫార్సును అమలు చేయకుండా 44 చట్టాలను నాలుగు చట్టాలు కుదింపజేయడం దాంట్లో వ్యవసాయాన్ని చేర్చడం కార్పొరేట్ కంపెనీలకు




వ్యవసాయంగాను అప్పజెప్పడానికి ముందడుగు వేస్తుందని వారన్నారు. ఇప్పటికైనా మాచిరెడ్డి మండలం కేంద్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఉన్నటువంటి మండలాన్ని రైతులు సాగు చేసుకుంటున్నా అడవు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పుడు పద్దదాని సరి చేసి ఇవ్వాలని అట్లాగే నిరుపేదలకు భూమి ఇందిరమ్మ ఇండ్లు భూమి కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు షాదీముఖ ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఎలాంటి పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వము కేవలం వారి కార్యకర్తలకే ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజల సంక్షేమ ధ్యేయంగా అందరికీ అందేలాగా చూడాలని వారన్నారు అదేవిధంగా ఈనెల 6 ఆరో తేదీ కామారెడ్డి మున్నూరు కాపు సంఘం లో సిపిఐ జిల్లా 3 వ. జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నం దున ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ, సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది. వి ఎల్ నరసింహారెడ్డి హాజరవుతా రు కావున మండల i సంబంధించిన సిపిఐ ప్రజా సంఘాల కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్ర మంలో కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్ సిపిఐ మండల కార్యదర్శి ఎం దేవయ్య బి గంగాధర్ ఏ. భూమయ్య దేవరాజు ఎం రమేష్ అహ్మద్ ఖాన్ ఎల్లయ్య జి కృష్ణ కే మల్లేష్. సిపిఐ మార్పి రెడ్డి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

**సూర్య -బాన్సువాడ రూరల్**




పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు రూ. 8300 కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శు క్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు రాష్ట్రంలో మూడు సంవత్సరాల ఫీజు రీఅంబర్స్మెంట్, స్కాలర్షిప్ పెండింగ్ లో ఉన్నా యని, పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు చెల్లించలేనిపరిస్థితులనెలకొన్నాయన్నారు.విద్యార్థులు ఉన్నత విద్యకు దూర మవుతున్నారనిఆవేదనవ్యక్తం చేశారు. బకాయిలు విడుదల చేయక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ (ఎస్) జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, టీ ఎస్ పీ జిల్లా అధ్యక్షు డు మావురం శ్రీకాంత్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు పుట్ట భాస్కర్, సాయిబాబా, శివకుమార్, ఫాజిల్, అబ్దుల్, హాకిమ్, మేఘనత్, రవీందర్ గౌడ్, మహేష్, జీవన్, గణేష్, శ్రీను, వేణు గౌడ్ లు పాల్గొన్నారు.

## తల్లిపాలు చిన్నారులకు అమృతం లాంటివి

**సూర్య- బిక్కనూర్**



తల్లిపాలు చిన్నారులకు అమృ తం లాంటిదని, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ చెప్పా రు. శుక్రవారం మండల కేం ద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారో త్సవాల సందర్భంగా బాలింతలకు, గర్భవతులకు తల్లిపాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలు తాగడం వల్ల పిల్లలు దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సిద్దమ్మ, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు

## ర్యాంకులు లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితుంది

**- ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




విద్యార్థులు ర్యాంకుల లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితుందని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్య మ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి , ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 అకాడమీ ఎక్సెన్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజామా బాద్ జిల్లా ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతు ర్యాంకులు లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితు ందని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువ త డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించారు. అతిథులు డిఐఈఓ రవి కుమార్, డి.ఇ.ఓ అశోక్, బిసిడబ్ల్యూ నర్సయ్య , జిజి కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఆశ నారయణ, మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధిం చిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టివియువి జిల్లా కన్వీనర్ అజయ్, , సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ , సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

**- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి**

**సూర్య .నాగిరెడ్డిపేట్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి జిల్లాలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుందని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి గ్రామ గ్రామాన ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం మేరకు జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మండలాల వారీగా పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పలు మండలాలలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జిల్లాలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి దివిటి రాజ్ దాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జగ్గి జయరాజ్, ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిశీలకులు కమ్మరి రాజు, నూతనంగా ఎంపికైన మండల టిడిపి అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, కోశాధికారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలను మండలంలో ఏర్పాటు చేయాలి


**సూర్య- బిక్కనూర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తు ప్రభుత్వం నిర్ణ యం తీసుకోవడం అభినందనీయమని, మండలంలోని దక్షిణ ప్రాంగణ జేవీసీ పూర్వ అధ్యక్షుడు సత్యం చెప్పారు. శుక్రవారం స్థానిక దక్షిణ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యార్థి సంఘ నాయకులు చేసిన పోరాట ఫలితమే నేడు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడిందని, ఇంజనీరింగ్ కళాశా లను మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగ ణంలో ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలంతో పాటు ఆరు జిల్లాల విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జేవీసీ పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, హరికృష్ణ, యోగేష్, పవన్, రాజేష్, పాండు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**



పట్టణ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ విధి నిర్వహణలో చేస్తున్న సేవలు అభినందనీ యమ ని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ చెప్పారు. శు క్రవారం మహేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, మాజీ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపాముల విజయ్ గౌడ్, నీల ఆంజనేయులు, మద్దూరి రవి, కిరణ్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎన్ఆర్ఐ జ్ఞాన ప్రకాష్ రెడ్డి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి శు క్రవారం కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, అలాగే మండలంలో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూ లంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలో సిద్ధిరామేశ్వర ఆలయాన్ని దర్శించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, రైల్వే శాఖ మంత్రి తో మాట్లాడి ఎక్స్ ప్రెస్ రైలు ఆగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

## రెంజల్ ఇంచార్జ్ తాహసిల్దార్ గా ఆసియా ఫాతిమా బాధ్యతల స్వీకరణ

**సూర్య రెంజల్**




రెంజల్ మండల ఇన్చార్జి తాహ సిల్దార్ గా ఆసియా ఫాతిమా బాధ్యతలను స్వీకరించారు. శు క్రవారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఆమె బాధ్యత లను స్వీకరించారు. రెంజల్ తహసిల్దార్ గా పనిచేసినటువంటి శ్రావణ్ కుమార్ సెలవు పై వెళ్లడంతో, ఆయన స్థానంలో వర్ని మండలం లోని డిప్యూటీ తాహసిల్దార్ గ పనిచేసిన మమత సెలవు పై వెళ్లడంతో సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్చార్జి తాహసిల్దారు గా చందూర్ మండలంలోని డిప్యూటీ తాసిల్దారిగా చేసినటువంటి తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరిం చడం జరిగిందని తెలిపారు. మండలంలోని ప్రజల సమస్య పరిష్కరిం చడానికి కృషి చేస్తానన్నారు.

# నేను నాయకున్ని కాదు ప్రజా సేవకున్ని

## -నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేసా

## -నేను అభివృద్ధి ప్రదాతనే బిడ్డా అని ప్రతిపక్షాలపై విరుచుక పడ్డ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**సూర్య ,లింగంపేట్**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. దమ్ముంటే లింగంపేట్ అంబేద్కర్ చౌరస్తా కాడికి వస్తే నా కార్యకర్తలే నిరూపిస్తారని లేదంటే ముక్కు రాయల బిడ్డ అని ప్రతిపక్షాలకు ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఆయన జన్మదినం పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యకర్తలు ,ప్రజల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ ఎల్లారెడ్డి నియోజక వర్గాన్ని ఎవరు అభివృద్ధి చేయలేదు అసెంబ్లీలో మాట్లాడలేదని నేను చేసిన అభివృద్ధిని చూడలేకే కొందరు నాపై మాట్లాడుతున్నారని మండ పడ్డారు.ఎల్లారెడ్డి ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం అసెంబ్లీలో గళం మెత్తి నిధులు తెస్తున్న నేను అభివృద్ధి దాతనే అన్నారు. లింగంపేటలో కోటి నలభై లక్షలతో గల్లి గల్లి,వాడ వాడలో సీసీ రోడ్లు వేయించానన్నారు. మండలంలోని మోతే పరిసర ప్రాంతంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించానని పేర్కొన్నారు.ప్రజలు ఇబ్బందులు పడవద్దని ఇంటి వద్దకే పాలన తెచ్చానని కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ చెక్కులను ఇంటింటికి వెళ్లి తమ కార్యకర్తలే అందిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తుందని రేషన్ కార్డులు ఇస్తుందని సన్నబియ్యం అందిస్తుందని తెలిపారు.రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని అన్నారు. ఏనియోజకవర్గంలో లేనివిధంగా నేను ఎల్లారెడ్డిని మరింత అభివృద్ధి చేసే వరకు ఎక్కడికి ఫోను బిడ్డ అని ప్రతిపక్షుల కు ఘాటుగా విమర్శించారు.ప్రజలకు తప్ప నేనెవరికీ భయపడనని అన్నారు.ప్రతిపక్షాలు మాట్లాడే మాటలు చదువుకున్న సామాన్యుడు కూడా మాట్లాడలేదని వారి మాటలు తీరుపై ఎద్దేవ చేశారు. అమెరికాలో పెద్ద పెద్ద నాయకులతో నేను ఎన్నో జన్మదినాలు జరుపుకున్న సంతోషం లేదని లింగంపేట్ లో ప్రజల మధ్య జన్మదినం జరుపుకోవడం ప్రజలందరికీ జీవితకాలం రుణపడి ఉంటూ ప్రజల కష్టాలు,ఆపదలో పాలుపంచుకుంటానని తెలిపారు.నల్లమడుగు గ్రామంలో త్వం లోనే అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.అనంతరం బాయ్స్ హై స్కూల్ లింగంపేట్ విద్యార్థులు ఉపాధ్యాయులు ,గ్రామపంచాయతీ ప్రాంతంలో ఐకెపి ఉద్యోగులు, బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు,ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఎమ్మెల్యేకు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరాంరెడ్డి,వైస్ చైర్మన్ జొన్నల రాజు,దిశ కమిటీ మెంబర్ రాజు దేశ్ముఖ్, మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల యూత్ ఉపాధ్యక్షుడు రామగౌడ్,మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,మనిగిరి నాగరాజు,భాస్కర్ గౌడ్,సాయికుమార్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి,సాయిరాం యాదవ్, మోహిద్,దూరిశెట్టి అశోక్,వాహబ్,అట్టెం శ్రీనివాస్, సుప్పాల రాజు,వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు,మండలంలోని వివిధ గ్రామాల గ్రామ కమిటీ యూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదిన వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలను నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రిలలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ..ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ అధ్యక్షులు అకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి డివిటి కిష్టయ్య, కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, నాయకులు, ఫారుక్, సుధాకర్, పర్వత రావు,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్,సాయ గౌడ్, మురళి గౌడ్, సంతోష్, షాహిద్ పాషా, మొన్నె వెంకటి, హనుమాన్లు, కలీం, అవేస్ బాబా,గంపల వెంకయ్య, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే శ్రీరామ రక్ష

**సూర్య పిట్లం**



పిట్లం అంగన్వాడీ సెంటర్లో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సూపర్వైజర్ సుమలత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యానికి తల్లి పాలే శ్రీరామ రక్ష అని అన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. తల్లి పాలు బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయన్నారు.అంగన్వాడీ టీచర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు లక్షల కుట్ల అల్లికలతో ఎమ్మెల్యే చిత్రపటాన్ని

## బహుకరించిన కాంగ్రెస్నేత చింతల శంకర్నేత

**సూర్య ఎల్లారెడ్డి**



నేత కార్మికుల పనితనంతో ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటాన్ని నాలుగు లక్షల కుట్లతో చక్కని ఎంబ్రాయిడరీ డిజైన్ చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రామారెడ్డి మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ కు బహుకరించినట్లు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతల శంకర్ నేత మాట్లాడుతూ మదన్ మోహన్ చిత్రపటాన్ని తయారు చేయడానికి రెండు రోజుల నాలుగు గంటల సమయం పట్టినట్లు తెలిపారు తాము ఇలా చిత్రపటాన్ని నాలుగు లక్షల కుట్ల అల్లికల తో తమ చేనేత పనితనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ చూపించాలని చాలా రోజుల నుంచి తాను అనుకున్నట్లు తెలిపారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జన్మదినం ఉందని తెలుసుకొని తాను తన సతీమణి తో కలిసి 52 గంటల సేపు కష్టపడి కుట్లతో ఎమ్మెల్యే చిత్రపటాన్ని అందంగా తీర్చిదిద్దామని కళాత్మక అల్లికలతో తయారు చేసి బహుకరించినట్లు తెలిపారు, ఆయన మంచి మనసు, అందర్నీ ఆదుకునే ఆప్తుడని అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని కరోనా సమయంలో ధైర్యంగా ముందుండి నడిపించి కార్యకర్తలకు ప్రజలకు ధైర్యం చెప్పిన మనసున్న మారాజు మదన్మోహన్ అని అన్నారు యువకుడు, విద్యా వంతుడు ఐన ఎమ్మెల్యే కు మంత్రి పదవి కచ్చితంగా ఇవ్వాలని కాలభైరవ స్వామి కి పూజలు కూడా చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 7 తులాల బంగారం చోరి

**సూర్య బాల్కొండ**

పెళ్ళికి వెళ్తున్న మహిళా వద్ద దుండగులు 7 తులాల బంగారాన్ని గురువారం దొంగిలించారు. బాల్కొండ ఎస్సై కే. శైలేందర్ తెలిపిన వివరాల ప్రకారం..బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై ఢిల్లీ పోలీసులుగా నటించి ఇద్దరు ద్విచక్ర వాహనం పై వచ్చి మహిళాను నమ్మించి ఆమె మేడలోని బంగారాన్ని పర్స్ లో దాచుకోమని చెప్పిన అనంతరం మహిళా ద్రుష్టిని మళ్లించి దుండగులు దొంగతనానికి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కే శైలేందర్ తెలిపారు.

## విద్యార్థులకు పండ్ల పంపిణీ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మమ్మద్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ పండ్లు పంపించేశారు.కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్ స్కూల్ పిల్లలకు,అంగన్వాడీ పిల్లలకు కేక్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## త్వరలో ఆసుపత్రిని నూతన భవనంలోకి మారుస్తాం

**- డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి**

**సూర్య పిట్లం**



మండల కేంద్రం అయిన పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో నూతన ఆసుపత్రి భవనంలోకి మారుస్తామని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారి డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆమె శుక్రవారం పిట్లంలో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్లాడుతూ పిట్లంలో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనం పనులు పూర్తి అయ్యాయి అని విద్యుత్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి అని, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విద్యుత్ పనులు త్వరగ అయ్యేలా చర్యలు చేపట్టి త్వరలో ఆసుపత్రిని నూతన భవనంలోకి మారుస్తామని తెలిపారు. అనంతరం పిట్లం మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఆసుపత్రిని పరిశీలించి ఆసుపత్రి మొత్తం శిథిలావస్థకు చేరిందని. ఇందులో విధులు నిర్వర్తించడం కష్టంగా మారిందన్నారు. అతి త్వరలోనే నూతన భవనంలోకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ న్ను మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. ఆసుపత్రికు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఆమె వెంట ఆసుపత్రి సూపరిండెంట్ రవీంద్ర మోహన్, ఆసుపత్రి సిబ్బంది. తదితరులు ఉన్నారు.

## చోరీకి గురైన రెండు మొబైల్ ఫోన్లను రికవరీ

**సూర్య కమ్మర్ పల్లి**




మండల పరిధిలో ఇటీవల కాలంలో దొంగతనానికి గురైన రెండు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి శుక్రవారం బాధితులకు అందజేసినట్లు స్థానిక ఎస్.ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా ఎస్.ఐ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చుని, సీఈఐఆర్ (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. చోరి అయిన ఫోన్ ల వివరాలను CEIR పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీలో సహాయపడిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ జి. వసుధను ఎస్.ఐ జి.అనిల్ రెడ్డి అభినందించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్కు బాల్కొండ విద్యార్థిని ఎంపిక

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థిని జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు.ఈ పోటిలో అఫీర 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని ప్రిన్సిపాల్ చందన శుక్రవారం తెలిపారు.ఇంటర్ విద్యార్థిని అఖిల 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చందన, పిఈటిలు సుజాత,సౌజన్య,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల ఏపీఎంగా వినోద్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారని సీసీ మేయర్ తెలిపారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఏపిఎం చామంతి శ్రీనివాస్ బదిలీపై సదాశివ్ నగర్ మండలానికి వెళ్లారు.నూతన ఏపిఎంగా విధుల్లో చేరిన వినోద్ కుమార్ బోధన్ రూరల్ నుండి బదిలీపై లింగంపేట్ కి వచ్చారు.ఆయనను విఏవోలు,మండల సమైక్య సిబ్బంది,ఘనంగా సన్మానించారు.

# బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు

**సూర్య బోధన్**



బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు 70 లక్షల రూపాయల ఎంపీ నిధులు, అట్లాగే పటాన్‌చెరు నుండి బోధన్ గుండా అదిలాబాద్ వరకు కొత్త రైల్వే లైన్‌ను మంజూరు చేసినందుకు, నవీపేట, ఎడపల్లి, బోధన్ పట్టణంలో ఆర్‌ఓబి ఫ్లైఓవర్లు మంజూరు చేసినందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కి, అట్లాగే మెడపాటి ప్రకాష్ రెడ్డికి, వడ్డి మోహన్ రెడ్డికి బోధన్ నియోజకవర్గ బిజెపి పార్టీ తరపున, ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎంపీకి బోధన్ నియోజకవర్గంపై ప్రత్యేకమైన అభిమానం ఉందని, ఇంకా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయనకు బోధన్ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. అట్లాగే ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు వచ్చే రెండవ బిల్లు కొరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అప్‌లో ఎంటర్ చేస్తేనే రెండో బిల్లు వస్తుందని, ప్రజలు దీనిని గమనించి ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని గమనించగలరని వారు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కానీ, అధికారులు గానీ ఈ బిల్లుల విషయంలో ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. అట్లాగే బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి బోధన్ అభివృది పైన దృష్టి సారించి అభివృద్ధి లేక కుంటుపడుతున్న గ్రామాలలో డ్రైన్లు, సిసి రోడ్ నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి, బోధన్ రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్, సాలూరు మండల అధ్యక్షులు రావుబ గంగాధర్, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్ (చిన్న), నాయకులు వాసు, స్వప్నిల్, బండారీ రవి, కృష్ణ, ఫణి పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లు తక్షణమే పెంచాలి - సుజాత సూర్య వంశి.

**సూర్య బాన్సువాడ రూరల్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన మాట ప్రకారం చేయూత పింఛన్లు తక్షణమే పెంచాలని, నూతన పింఛలను మంజూరు చేయాలని వి హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశి డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ పట్నంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆమె ప్రకారం వికలాంగులకు 6000 పెంచాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగనేతృత్వంలో నిర్వహించబోయే చలో హైదరాబాద్ మహాగర్జన సభను వికలాంగులు, చేయూత పింఛన్దారులందరూ విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు .ఈనెల 5న కామారెడ్డి జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగవస్తున్నారన్నారు. మహా గర్జన సన్నాక సదస్సు లక్ష్మి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం నిర్వహిస్తున్నారని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్దులు, వితంతువులు ,ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 రూపాయలుపెంచాలని డిమాండ్ చేశారు, కండరాల క్షీణత వారికి 15000 రూపాయలు తక్షణమే పెంచాలన్నారు. పింఛన్లు పెంచడం చేతకాకపోతే పదవికి రాజీనామాచేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను సభకు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప,ప్రధాన కార్యదర్శి సలీం,పోశెట్టి ,వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ..కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఈ రోజు 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకట రమణ, టెక్నీషియన్ ప్రమోద్‌లు పాల్గొనడం జరిగింది.

## ట్రాఫిక్, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించిన పోలీసులు

**సూర్య రెంజల్**



ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించినట్లు ఎస్సై రాజు తెలిపారు. మండలంలోని కూనేపల్లి గ్రామంలో ప్రధాన వీధుల్లోనూ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్నటువంటి ప్రజలతో సమావేశాన్ని నిర్వహించి, ట్రాఫిక్ నియమ నిబంధనలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అంశంపై కార్యక్రమంని చేపట్టారు.కొత్త రేషన్ కార్డ్, ఇందిరమ్మ గృహాల మీద ఎవరైనా ఫోన్ లు చేసి డబ్బులు అడుగుతే ఇవ్వవద్దని అదేవిధంగా ఓటిపి లు గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పవద్దని గ్రామా ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, నరసయ్య, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నేనావత్ రవి కుమార్ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడంతో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబానికి శుక్రవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో రూ.10 వేలు రవికుమార్ కుటుంబానికి అందజేశారు. రవికుమార్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భార్య, పిల్లలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తమ వంతు సహాయంగా ఒక పదివేల రూపాయలను ఆర్థిక అందజేశామన్నారు. ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం సిద్ధు, మరియు ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ , గ్రామ అధ్యక్షులు ప్రకాష్,ఎంవైఎఫ్ అధ్యక్షులు భాగేష్, హైమద్, మహిపాల్, కైలాష్ , రాజేందర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన టీకాయ్ బాలేష్ కూతురుకు అనారోగ్య రీత్యా హైదరాబాదులోని వైద్య చికిత్స తీసుకుంటున్న బాలికకు ఇజ్రాయిల్ వేల్పూర్ ఫౌండేషన్,ఇజ్రాయిల్‌లో ఉన్న కొందరు మిత్రులు సహాయంతో 75 వేల రూపాయల అందజేశారు. పాప ఆరోగ్యం తొందరగా మెరుగుపడాలని వారు భగవంతుని కోరుతూ సహాయాన్ని అందజేశారు.

## కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి

**సూర్య, లింగంపేట్**



పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలని శుక్రవారం ఎంపీడీవో నరేష్ కు మండల పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్యం,వనమహోత్సవం,త్రాగునూరు,ఇతర పంచాయతీ పనులతో అధిక పని భారంతో ఉన్న మాకు ఇతర పనిభారం పెట్టొద్దని కోరారు. ఇప్పటికే 18 నెలల నుండి ఎలాంటి నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులమే గ్రామపంచాయతీ నిర్వహణ సొంత డబ్బులు అప్పు తెచ్చి చేస్తుంటే పంచాయతీ కార్యదర్శులు అందరం అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనుండి పంచాయతీల నిర్వహణ మాతో కాదని మా బాధలు దృష్టిలో ఉంచుకొని ఆర్థికపరమైన అంశాల నుండి మమ్మల్ని మినహాయించలాన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారు.

## మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డిని పరామర్శించిన బీసీ సంఘం నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డిని పరామర్శించిన బీసీ నాయకులు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మలి విడత ఉద్యమకారుడు మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డిని శుక్రవారం బిసి నాయకులు పరామర్శించారు. ఇటీవల తిరుమలరెడ్డి మాతృమూర్తి మృతి చెందడంతో విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆరె క్షత్రియ రాష్ట్ర నాయకులు తానాజీ రావు పడిగెల రాజేశ్వరరావు జిల్లా ఆర్య క్షత్రియ కార్యదర్శి శివాజీ రావు అంతంపల్లి సింగిల్ విండో ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన విద్యార్థులు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఎమ్మెల్యే మద న్మోహన్రావుకు వినతి పత్రం అందజేశారు.తమ పాఠశాలలో వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని తమ పుట్టినరోజు గిఫ్టుగా మాకు నూతన పాఠ శాల నిర్మాణం చేసి ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరారు.ఎన్నో ఏండ్లుగా పాఠశాల శిథిలవస్తగా మారిన పాఠశాలను,తమ సమస్యలు ఎవరు పట్టించుకోలే దన్నారు. స్పందించిన ఎమ్మెల్యే లింగంపేట్ బాలికల ఉన్నత పాఠశాలను మూడెకరాల స్థలము నూతన పాఠశాల భవన నిర్మాణాం చేయిస్తానని హామీ ఇచ్చారు.

## త్రిలింగ రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో తాండూరు సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆరోగ్యంగా ఉండాలని ఉన్నత పదవులు పొందాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆలయ కమిటీ అధ్యక్షులు దత్తు, నాయకులు దివిటి కిష్టయ్య, హనుమంత్ రెడ్డి, నర్సా గౌడ్, మధు, తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన టీకాయి బాలేష్ కూతురుకు అనారోగ్య రిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృష్ట్యా వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలను వీర సావర్కా యూత్ తరపున అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన యూత్ సభ్యులకు రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర సావర్కర్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# గల్ఫ్ కార్మికులకు, ఎన్ఆర్ఐ లకు సమస్యలు ఉంటే ప్రవాసి ప్రజావాణిలో వినతి పత్రాలు ఇవ్వవచ్చు...

**- 150 గల్ఫ్ బాధితులకు 5 లక్షలు చొప్పున ఇచ్చాం...**
**- గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి...**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గల్ఫ్ కార్మికులకు, ఎన్నారైలకు ఎటువ ంటి సమస్య వచ్చినా,కష్టాలు ఏర్పడ్డ హైదరా బాదులోని ప్రగతి భవన్లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రవాసి ప్రజావాణిలో చెప్పుకోవచ్చు అని గల్ఫ్, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి న కొన్ని రోజులలోనే గల్ఫ్ బాధితులను ఆదుకు నేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రవాసి ప్రజావాణి అడ్వైజరి కమిటీ సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్ లో శుక్రవారం




జరిగిన ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని గల్ఫ్ యూకే, ఆస్ట్రేలియా ప్రవాసి కుటుంబాలను కలుసుకొని వారి సమస్యలను అడిగి డాక్టర్ భూపతి రెడ్డి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ ఎంబాసిలతో మాట్లాడి ఇప్పటివరకు 150 మంది మృతదేహాలను తెప్పించి వారి కుటుంబాలకు ఐదు లక్షల చొప్పున ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని అన్నారు. అలాగే గల్ఫ్ నుంచి వచ్చిన మృతదేహాలకు శంషాబాద్ విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ రవాణా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాలో ఆరు ప్రాంతంలో జరుగుతున్న పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు 150 మంది గల్ఫ్ బాధితులను స్వయంగా కల్పిస్తామని అన్నారు.గల్ఫ్ ఎన్నారై ప్రవాస ప్రజవాని చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తో గల్ఫ్ బాధితుల గురించి సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సిస్టర్ లిజీ జోసఫ్,ఎన్నారైలు రంగుల సుధాకర్ గౌడ్, గుండెటి గణేష్, అమరేందర్ బొజ్జ, లక్ష్మణ్ యాదవ్, వలస కార్మికుల హక్కుల నాయకులు బిఎల్ రవీంద్రనాథ్, భార్గవి, ప్రజావాణి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకులు లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితుంది

**- ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి**


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




విద్యార్థులు ర్యాంకుల లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితుందని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్య మ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి , ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 అకాడమీ ఎక్సెన్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజామా బాద్ జిల్లా ఎసిపి రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతు ర్యాంకులు లక్ష్యం తో చదివితే విజయం మీ స్వంతం అయితుందని ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువత డ్రగ్స్ దూరంగా ఉండాలని సూచించారు. అతిథులు డిఐఈఓ రవి కుమార్, డి.ఇ.ఓ అశోక్, బిసిడబ్యా నర్సయ్య , జిజి కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఆశ నారయణ, మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధిం చిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టివియువి జిల్లా కన్వీనర్ అజయ్, , సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ , సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు

## హిందీ పండితుని పదవీ విరమణ కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



మండలంలోని కుకునూరు ఉన్నత పాఠశాలలో హిందీ భాషోపాధ్యాయు నిగా పనిచేస్తున్న బదాం సురేష్ పదవి విరమణ సన్మాన మహోత్సవాన్ని నేడు కుకునూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. హరిచరణ్ మాట్లాడుతూ పిల్లలను ఎంతో చక్కగా తీర్చిదిద్దిన హిందూ పండితునికి వీడ్కోలు పలకడం బాధా కరమైనప్పటికీ వృత్తిరీత్యా పదవీ విరమణ తప్పదని ఆయన చేసిన సేవలను ఎప్పుడు మర్చిపోలేనిది అని అన్నారు. ఆయన ను గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఉపాధ్యాయ బృందం ఆయన ను వేదికపైకి పూలు జల్లుతూ స్వాగతాన్ని పలుకుతూ ఆయన చేసిన సేవలను వృత్తిరీత్యా నిబద్ధతను గుర్తుచేస్తూ ఆయనకు పూలమాలలతో సత్కరించి పదవి విరమణ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేల్పూరు మండల విద్యాధికారిణి శ్రీమతి రేణుక, మరియు అంక్సాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి , వేల్పూర్ మండలం పిఆర్టియు టిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోడ దేవానందం,సీ.వీ. నరసింహారావు అలాగే గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ర్యాడ మల్లేష్, సభ్యులు గోజూరి ఎర్రన్న, సాయల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దాసరి. వనిత, గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రీమతి ఆశ, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందం పతాని. గంగాధర్,శ్రీధర్ రావు మల్కన్నా, చరణ్ దాస్, రవీందర్, అశోక్, నాగేంద్ర నరేందర్, స్రవంతి, తేజస్విని, లహరి, సన్మాన గ్రహీత సురేష్ సతీమణి శ్యామల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. విద్యార్థులు సన్మాన గ్రహీతను పుష్పాలు చల్లుతూ, ఎదుర్కొని వేదిక వద్దకు తీసుకువచ్చారు, చక్కని నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమంతో శానిటేషన్‌పై అవగాహన

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని శివా యిపల్లి గ్రామంలో పీహెచ్సీ హెల్త్ సూపెర్వైసర్ మహమ్మద్ మంజూర్ ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు వర్షాకాలం కాలంలో వచ్చే వ్యాధు లపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై వివరించినారు. మండ లంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొండాపూర్ క్లస్టర్‌లో ఎంపీడీవో బాలకృష్ణ గారి పర్యవేక్షణలో డ్రై డే కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సీసీ భాగయ్య, పీహెచ్సీ సెంటర్ నుంచి ఏఎన్ఎంలు అలేఖ్య, నాగలక్ష్మి, గ్రామ సంఘం ఓబీలు, అంగన్‌వాడీ వర్కర్లు చందబీబీ, ఆశా వర్కర్లు, హెల్త్ సూపెర్వైసర్ మంజూర్, పంచాయతీ సెక్రటరీ అశోక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా లార్వా నివారణ, దోమల నియంత్రణ చర్యలు, నీటి నిల్వల పరి శుభ్రత వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- అన్నదాన కార్యక్రమం...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినం సందర్భంగా శుక్రవార ం పట్టణంలోని నీలకంఠే శ్వరా లయంలో కాంగ్రెస్ నాయకు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంట ర్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి అభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తున్నారని, భవిష్యత్‌లో ఆయనకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని కోరుతూ, జిల్లా కేంద్రంతో పోటీ పడేలా ఎల్లారెడ్డిని అభివృద్ధి ప్రదాతగా తీర్చిదిద్దాలని నాయకులు అభిలషించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ సీనియర్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ నీలకంఠం, అల్లం శ్రీనివాస్, సాయిబాబా, నాగం గోపీకృష్ణ, అడవి లింగాల కాంగ్రెస్ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు, ఆశోక్ అప్ప, శుభాషప్ప, చింతల శంకర్ పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టళ్లకు గుడ్ల సరఫరా చేసే బిడ్డర్ల నుఎంపిక చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పరిధిలోని ఆంగన్‌వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ సంస్థలు మరియు సంక్షేమ హాస్టళ్లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన కోడి గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన బిడ్డర్ల ఆర్థిక బిడ్లు (Price Bids) ను తేదీ ఆగస్టు 1న ఉదయం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ మరి యు జిల్లా కొనుగోలు కమిటీ (DPC) చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యం లో, DPC సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవటం జరిగింది.ఈ సందర్భంగా కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్య మైన పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాకు ఎంపిక చేయడం జరిగిందని. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లని మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదన పు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఎస్సిడిఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ & డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల నిల్వలు స్టాక్ బోర్డు పై వ్రాయాలి

**సూర్య - మోపాల్**

ఎరువుల గోడములో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపే లా విక్రయ కేంద్రాల్లో తప్పని సరిగా స్టాక్ బోర్డు పై వివరాలు ఉండాలని జిల్లా కలెక్టర్, వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మోపాల్ మండల కేంద్రం లోని సొసైటీ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిడంగి లోని రికార్డులో చూపిన విదంగా ఎరువుల నిల్వలు ఉన్నాయా అని పరశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ- పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని అరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే ఇండెంట్ సమర్పిం చి ఎరువులను తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూసించారు.ప్రస్తుతం జిల్లాలో వానాకాలం సీజన్ పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందు బాటులో ఉన్నాయని, ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళ నకు గురి కావలసిన అవసరం లేదని చెప్పారు.

## బైక్ ఎత్తుకెళ్లిన దొంగలు

**సూర్య మాక్లూర్**

మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో గురువారం రాత్రి దొంగల ముఠా హల్చల్ చేసిన ఘటన చోటుచేసుకుంది.ఒక వ్యక్తి ఇంట్లోంచి 20 వేల నగదు,బైక్ ఎత్తుకెళ్లడం జరిగిందని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి డాక్టర్ రోహిత్**

**సూర్య నిజాంసాగర్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని నిజాం సాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు.శుక్రవారం నిజాంసాగర్ మండలం లోని అచ్చంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి, వ్యాధులు ప్రబల కుండా తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు డాక్టర్ రోహిత్ వివరించి అవగాహన కల్పించారు.పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని,.పాఠశాల ఆవరణలో ఎక్కడ కూడా మురికి నీరు నిల్వ ఉండకు ండా చూసుకోవాలన్నారు. నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల నీటిలో దోమలు వృద్ధి చెంది కాటు వేయడం వల్ల డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు చేతులను, ప్లేట్లను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సుడిగాలి పర్యటన..

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల వివరాలతో పాటు అందిస్తున్న సేవలు, అత్యవసర మందుల లభ్యత, నిల్వల గురించి ఆరా తీశారు. దర్యాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరుతో పాటు మరుగుదొడ్లను పరిశీలించారు. శిధిలావస్థకు చేరిన పురాతన భవనాన్ని నేలమట్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాల చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్ ను పిలిపించి పాఠశాల చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల నిల్వలను పరిశీలించి, ఎరువులను రైతులకు సక్రమంగా అందజేయాలని ఎలాంటి కొరత



లేకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అంగన్వాడి టీచర్ ఉమా ను ఆదేశించారు. వెటర్నరీ హాస్పిటల్ ని పరిశీలించి పశువులకు వేసే వ్యాక్సిన్ ల గురించి డాక్టర్ నరేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులపై సిబ్బందితో రివ్యూ నిర్వహించి ప్రతి దరఖాస్తులు పరిశీలించి తిరస్కరించేది ఏదైనా ఉంటే ఎందుకు తిరస్కరిస్తున్నారో వివరణ ఉండే విధంగా చూసుకోవాలని తాహాసిల్దార్ వెంకట రమణను ఆదేశించారు. రెండు రోజుల తర్వాత ఈ రివ్యూ పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

**యూరియా లింకుపై చర్యలు తీసుకోవాలని ఆదేశం..**

మండల కేంద్రంలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ తో పాటు ఎరువుల వివరాలను దుకాణ యజమానితోపాటు మండల వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. యూరియాతో ఇతర మందులు లింకు చేసి అమ్మడం నిబంధనలకు విరుద్ధమని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారని. యూరియా విక్రయాలపై ఇతర మందులను లింకు చేసి అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఎవరైనా యూరియాకు ఇతర మందులు లింకు చేసే అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకొని లైసెన్సు రద్దు చేయాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**- జిల్లాలో 59 బాలురు, 9 మంది బాలికలు మొత్తం 68 మంది బాలబాలికల సంరక్షణ**

**- 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆపరేషన్ ముస్కాన్ పేరిట ఆపరేషన్ విజయవంతం జిల్లాలో ఇప్పటివరకు 59 మంది బాలురు 9 మంది బాలికలు మొత్తం 68 మంది బాలబాలికల సంరక్షణ చేసి సిడబ్ల్యూసి బందు హాజరు పరిచి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయ వంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ ,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి CWC ముందు హాజరుపర్చగా వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించడం జరిగిందని, వీరిలో బాల కార్మికులు - 30, బడికి వెళ్లని పిల్లలు - 38 మంది ఉన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న



వారిపై 08 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానంద రిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతా యుతంగా కృషి చేయాలని కోరారు. తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

**- బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపుర లోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు.



బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్ రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయం లోగానీ మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని వార్డెన్ కు సూచించారు. మద్యాహన్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని మద్యాహన్నం ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన



భోజనం అందించాలని నరేందర్ రెడ్డి సూచించారు. సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శిం చడంతో సంభందిత సిబ్బంది హడావిడి చేశారు

## శ్రీ సత్యసాయి శత జయంతి సందర్భంగా పల్లకి సేవ

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని సాయి నిలయం నుంచి గ్రామం లోని పురాతన ఆల



యాలైన శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఉమామహేశ్వర ఆలయాల వరకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. 100 పాటల గానామృతం నిర్వహణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 100వ పుట్టినరోజు ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బోనకాల వెంకటస్వామి, 8వ కాలనీ సత్యసాయి సేవా సమితి కమిటీ నిర్ణయం మేరకు పల్లకి సేవ నిర్వహించారు. 8వ కాలనీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య బాబా సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి శాంతి, అభివృద్ధి కొరకు భగవాన్ సత్యసాయి శత జయంతి సందర్భంగా వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు కాంటేవాడ బుగ్గాజీ, లక్ష్మణ్, గుండా శంకరయ్య, పుల్లూరి అన్వేష్, పింగిలి సుధాకర్, సుబ్బారావు, మల్లయ్య, లక్ష్మీనారాయణ, కొండ సమ్మయ్య, రజిత, స్వరూప, ఇందిరా కుమారి, గంట వెంకట రమణారెడ్డి, సత్యసాయి సేవా సమితి సేవాదళ్ సభ్యులు, పుర ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం కూలిపోవడానికి కెసిఆర్ ఏ కారణం

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



9 ఏళ్ల బీఆర్ఎస్ పాలన లో రాజకీయ పునరేకి కరణ పేరిట ఇతర పార్టీల వాళ్లను బీఆర్ఎస్ లో కలుపుకున్నప్పుడు గుర్తుకురాని ప్రజాస్వా మ్యం ఇప్పుడు గుర్తొచ్చి ందా అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజకీ య పునరేకికరణ పేరిట ఎన్నో పార్టీల నాయకులను వాళ్ళ పార్టీలో చేర్చు కున్నప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ద య్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులపై మాట్లాడు తున్నారని అన్నారు. స్పీకర్ కు విచక్షణ అధికారులు ఉంటాయని న్యాయ స్థానాలు కేవలం సూచనలు సల హాలు మాత్రమే ఇస్తాయని అన్నారు. తలా తోక లేకుండా టిఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతున్నారని అవినీతితో సంపాదించుకున్న సంపాదనతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాలేశ్వరం కూలిపోవడానికి సూత్రధారి కేసీఆర్ అని నివేదికలు ఇస్తున్నాయని అన్నారు. పది సంవత్సరా లుగా రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకున్నారని దొంగ సంతకాలు చేసి ప్రతి పక్ష పార్టీలను పార్టీలో కలుపు కున్న చరిత్ర వారిదని అన్నారు. ప్రజాస్వా మ్యానికి నిలువెత్తు నిదర్శనంల కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులతో ప్రజా పాలన సాగిస్తున్నట్లు తెలి పారు. ఈ విలేకరుల సమావేశంలో గడ్డం నరసయ్య,గోనె ఎల్లప్ప, వెలు ముల స్వరూప,ఆడేపు చంద్రకళ,కల్లూరు చందన,కోడం అమర్నాథ్, శ్రీకాంత్,కుడికెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూరమ్మ జాతర

**సూర్య రుద్రంగి**



మండలం కేంద్రంలో అన్ని కుల సంఘాల ప్రజలు శుక్రవారం సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని బుగ్గవద్ద గల సూరమ్మ ఆలయానికి కుల సంఘాల ప్రజలు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. సూరమ్మ పండగ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏట శ్రావణమాసంలో గ్రామంలోని అన్ని కుల సంఘాలు కలిసి ఈ సూరమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవైతిగా వస్తుందన్నారు. భక్తి శ్రద్దలతో శ్రావణమాసంలో సూరమ్మకు నైవేద్యం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సూరమ్మకు సమర్పించిన నైవేద్యంను గ్రామ శివారు ప్రాంతంలో గ్రామ ప్రజలకు వనభోజనాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, సూరమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు గడ్డం స్వామి నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, కేసి రెడ్డి నర్సారెడ్డి, గండి నారాయణ, కొమిరె శంకర్, తర్రె లింగం, ఎర్రం రాజలింగం, మోతే నర్సయ్య తోపాటు కుల సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం

**- ఘనంగా కుంకుమ పూజలు**

**సూర్య కరీంనగర్**



శ్రావణ మాసం రెండవ శుక్రవారం సంద ర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం భక్తులతో కిటకిట లాడింది. మహిళలు అశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవా ర్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారాలకు ఎంతో విశిష్టత ఉండడంతో, ముఖ్యంగా అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజి ంచే వారంగా శ్రీ మహాశక్తి దేవాలయంలోని ఆ అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళలు ప్రగాఢంగా విశ్వసిస్తుంటా రు. దేవాలయంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉంటారని శ్రీ మహాశక్తి దేవాలయా నికి వచ్చే భక్తుల విశ్వాసం. సాయంత్రం దేవాలయంలో సామూహిక కుంకు మ పూజలు కూడా ఘనంగా జరిగాయి. మహిళలు లక్ష్మి దేవి పూజలో పాల్గొని, వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.